క్లుప్తంగా

హమాలీ సంఘం నూతన కమిటీ ఎన్నిక



నూతన కమిటీని సన్మానిస్తున్న వ్యాపారులు

అర్వపల్లి : అర్వపల్లిలో లక్ష్మీనర్సింహ హమాలి సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సాయిని కృష్ణ, ఉపాధ్యక్షుడిగా బైరు రాంబాబు, ప్రధాన కార్యదర్శిగా కొమారి మహేష్, కార్యదర్శిగా దాసరి యాకస్వామి, కోశాధికారిగా మామిడి సైదులు, ప్రచార కార్యదర్శిగా మామిడి సురేష్ ఎన్నికయ్యారు. ముఖ్య సలహాదారులుగా ఎం.శ్రీను, ఎం.రాములు, కె.భిక్షం, సభ్యులుగా బి.సురేష్, ఎం.కిరణ్, కె.మల్లేష్, కె.నరేష్, కె.లింగమంతులు, జి.వెంకన్న, కె.నాగరాజులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీని వ్యాపారులు మొరిశెట్టి ఎల్లేష్, కాటబత్తిని శ్రీనివాస్, నరేష్, సుధాకర్, మనగ్రోమోర్ మేనేజర్ ఆకారపు కృష్ణ అభినందించి సన్మానించారు.

13న దివ్యాంగులకు ఉచిత బస్‌పాస్ మేళా

అర్వపల్లి : తిరుమలగిరిలో దివ్యాంగుల కోసం ఈ నెల 13న నిర్వహించే నియోజకవర్గస్థాయి ఉచిత బస్‌పాస్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని సూర్యాపేట ఆర్టీసీ డిపో అధికారి డీజీ రాజు, వీహెచ్‌పీఎస్ సీనియర్ నాయకుడు వేముల వెంకన్న కోరారు. ఈ విషయమై ఆదివారం అర్వపల్లిలో ప్రచారం నిర్వహించారు. దివ్యాంగులు తమ పాస్‌ఫొటో, సదరం సర్టిఫికెట్, ఆధార్‌కార్డు జిరాక్స్ ప్రతులను వెంట తీసుకొని వెళ్లాలని సూచించారు.

విద్యుదాఘాతంతో ఆవుదూడ మృతి

ఆత్మకూర్(ఎస్) : విద్యుదాఘాతానికి గురై ఆవుదూడ మృతి చెందిన సంఘటన ఆదివారం ఆత్మకూరు మండల కేంద్రంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆత్మకూరు గ్రామానికి చెందిన ఉప్పుల లింగయ్య తన ఆవు దూడను మేత కోసం వదిలిపెట్టాడు. ఈ క్రమంలో ఆవుదూడ గ్రామ శివారులోని ఓ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద విద్యుదాఘాతానికి గురై మృతి చెందింది.

డబ్బులు రాక ఇబ్బందులు

మద్దిరాల : రైతులు ఐకేపీ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం అమ్మి 25రోజులు గడుస్తున్నా ఇప్పటివరకు వారి ఖాతాల్లో డబ్బులు జమ కాలేదని, దీంతో రైతులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని కాంగ్రెస్ పార్టీ కిసాన్‌సెల్ మండల అధ్యక్షుడు వాసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం మద్దిరాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతుల ఖాతాల్లో ధాన్యం డబ్బులు వెంటనే జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు బొబ్బిలి వెంకన్న, బర్పటి ఉపేందర్, తాళ్లపెల్లి సురేష్‌గౌడ్, తీకుల సుధాకర్‌రెడ్డి, కొమ్ము వెంకన్న, బోనగిరి నర్సయ్య, పరాల లింగయ్య పాల్గొన్నారు.

టీడీపీ మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రాధిక

సూర్యాపేటటౌన్ : తెలుగుదేశం పార్టీ మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సూర్యాపేటకు చెందిన రాధిక నియామకమయ్యారు. శనివారం హైదరాబాద్‌లో జరిగిన సమావేశంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు, తెలంగాణ మహిళా అధ్యక్షురాలు షకిలారెడ్డి చేతుల మీదుగా నియామకపత్రాన్ని అందుకున్నట్లు ఆమె విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. తనపై నమ్మకంతో రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు చంద్రబాబు నాయుడుకి, నారా లోకేష్‌కు, రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

మోకాళ్లపై నడిచి ప్రార్థనలు

భానుపురి : సూర్యాపేట నియోజకవర్గం నుంచి మంత్రి జగదీష్‌రెడ్డి రానున్న ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలవాలని ఆకాంక్షిస్తూ సూర్యాపేట మైనార్టీ నాయకుడు పెద్దపంగు పూర్ణ శశికాంత్ తన అభిమానాన్ని చాటుకున్నాడు. ఆదివారం తమిళనాడులోని నాగపట్నం వేలంగిని మేరీ మాత దేవాలయానికి కిలోమీటర్ దూరం మోకాళ్లపై నడిచి మొక్కులు చెల్లించుకున్నాడు. అనంతరం చర్చిలో తన సతీమణి, సూర్యాపేట మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ స్వరూప రాణితో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

జలబిందెల మహోత్సవం

చిలుకూరు : పాత చిలుకూరులో సోమవారం జరగనున్న బొడ్రాయి, ముత్యాలమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన సందర్భంగా ఆదివారం జలబిందెల మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా బల బిందెలతో గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. రామాలయ ఆవరణంలో సుప్రభాత సేవ, గోపూజ, యాగశాల ప్రవేశం, అగ్నిమథనం జరిపించారు. సోమవారం అన్నదానం, బోనాల కార్యక్రమం చేపట్టనున్నట్లు ఆలయ పూజారులు తెలిపారు.

సదుపాయాలు కల్పించాలి

కోదాడఅర్బన్ : ప్రభుత్వ బడులు ప్రారంభం అవుతున్న నేపథ్యంలో పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోదాడ మండల టీపీటీఎఫ్ అధ్యక్షుడు బడుగుల సైదులు ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పారిశుద్ధ్య కార్యక్రమాలకు స్కావెంజర్లు, ఉపాధ్యాయుల ఖాళీల భర్తీ, స్కూల్ డ్రెస్సులు, పుస్తకాలు, పెండింగ్ బిల్లులు, డీఏలు, పీఆర్‌సీ ఏరియర్స్ మంజూరు చేయాలని పేర్కొన్నారు.

పారిశుద్ధ్యం అధ్వానం.. జనం అవస్థ

- గ్రామాల్లో డ్రైడేను పాటించని అధికారులు
- ఇప్పటికే దోమలు, ఈగల వ్యాప్తితో ఇబ్బందులు పడుతున్న జనం
- వర్షాలు పడితే పారిశుద్ధ్యలోపం మరింతగా పెరిగే అవకాశం



వట్టిఖమ్మంపహాడ్‌లో ఇళ్ల మధ్య మురుగు కాలువలో నిలిచిన చెత్తాచెదారం

చివ్వెంల : గ్రామాల్లో పారిశుద్ధ్యం అధ్వానంగా మారి ప్రజలు అవస్థలు పడుతున్నారు. ఎక్కడికక్కడ రోడ్లపైనే మురుగు చేరడంతో వ్యాధులు విజృంభించడానికి అవకాశం ఉన్నా అధికారులు మాత్రం ఏమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. అధికారులు అప్పుడప్పుడు హడవిడి చేసి పారిశుద్ధ్యం మెరుగుపర్చడానికి కమిటీలు వేస్తున్నామని, ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటిస్తున్నామని చెప్పడం తప్ప ఎక్కడా ఆచరణలో అమలుచేయడం లేదు. దీంతో వచ్చే రోజుల్లో ప్రజలకు కష్టాలు తప్పేలా లేవు. ఏ గ్రామంలో చూసినా మురుగు, చెత్తా చెదారం పేరుకుపోయి ఇబ్బందికరంగా మారింది. చివ్వెంల మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని పాశ్యానాయక్ తండా, పిల్లల జెగ్గు తండా, వాల్యతండా, బద్యాతండా, జయరాంగుడి తండా, బి.చందుపట్ల, అక్కలదేవిగూడెం, మున్యానాయక్‌తండా, పాండ్యానాయక్ తండా, వట్టిఖమ్మంపహాడ్, లక్ష్మణ్ నాయక్ తండా, పులితండా తదితర గ్రామాల్లో మురుగు, చెత్తా చెదారం ఎక్కడికక్కడ పేరుకుపోయింది. ఫలితంగా ఆయా గ్రామాల్లో దోమలు, ఈగలు విజృంభిస్తున్నాయి. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో మురుగు వల్ల ప్రజలు రోగాల బారిన పడే అవకాశం ఉందని పలువురు వాపోతున్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుపర్చేలా అధికారుల వైపునుంచి ఎలాంటి చర్యలు లేవంటున్నారు. పారిశుద్ధ్యం మెరుగుకు ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటించలంటూ ప్రభుత్వ ఆదేశాలు ఉన్నాయి. అయినా ఇంతవరకు ఏ అధికారి కూడా ఆ ఆదేశాలను పాటించిన దాఖలాలు లేవని స్థానికులు ఆరోపిస్తున్నారు. వారం రోజులకు పైగా తాగునీరు మూతలేకుండా నిల్వ ఉంచితే అందులో లార్వాపెరిగి డెంగీ వంటి వ్యాధులు ప్రబలడానికి అవకాశం ఉందని వైద్యులు చెబుతున్నారు. మరోవైపు వర్షం నీటితోపాటు మురుగు నిల్వ ఉండి దోమల ఉత్పత్తి పెరిగి పలు రోగాలకు దారితీసే ప్రమాదం ఉందంటున్నారు. ప్రజలు పెద్ద ఎత్తున రోగాల బారిన పడినప్పుడు పారిశుద్ధ్య పనులు తూతూ మంత్రంగా చేపట్టే అధికారులు ముందస్తుగానే పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

పారిశుద్ధ్య పనులు చేపట్టాలి



గ్రామంలో మురుగు కాలువలు చెత్తా చెదారంతో నిండి పోయాయి. దీంతో దుర్వాసన వస్తోంది. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో వర్షాలు వచ్చి పరిస్థితి ఇంకా పెరిగే అవకాశం ఉంది. ప్రజలు రోగాల బారిన పడక ముందే అధికారులు కాలువలు శుభ్రం చేసి సమస్యను పరిష్కరించాలి. – కొండ వెంకన్న, వట్టిఖమ్మంపహాడ్

సమస్యను పరిష్కరిస్తాం

గ్రామాల్లో పారిశుద్ధ్య పనులపై రెండు మూడు రోజుల్లో పంచాయతీ కార్యదర్శులతో పర్యవేక్షణ జరిపిస్తాం. వెంటనే సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటాం. గ్రామ పంచాయతీ సిబ్బందితో కాలువలు శుభ్రం చేయించి, చెత్తా చెదారం తొలగిస్తాం. – టి.గోపి, ఎంపీఓ

విగ్రహాల ప్రతిష్ఠాపనకు ఎమ్మెల్యేకు ఆహ్వానం



ఆహ్వానపత్రిక అందజేస్తున్న కమిటీ నిర్వాహకులు

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని బొల్లంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ విశాలక్షి సమేత విశ్వేరస్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. అయితే ఈ ఉత్సవాలకు హాజరు కావాలని కోరుతూ ఆలయ నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం తిరుమలగిరిలో ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌కు ఆహ్వానపత్రిక అందజేశారు. సోమవారం నుంచి ఈ నెల 14వరకు మూడు రోజుల పాటు ప్రతిష్ఠాపన మహోత్సవాలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు.

చెస్ ఆటతో ఏకాగ్రత పెరుగుతుంది



బహుమతులు ప్రదానం చేస్తున్న నిర్వాహకులు

సూర్యాపేటటౌన్ : క్రమం తప్పకుండా చెస్ సాధన చేస్తే మేధాశక్తి పెంపొందడంతో పాటు ఏకాగ్రత పెరుగుతుందని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షుడు గండూరి కృపాకర్ సౌజన్యంతో జిల్లా కేంద్రంలోని టీటీడీ కళ్యాణ మండపంలో గత రెండు రోజులుగా జరుగుతున్న తెలంగాణ స్టేట్ సీనియర్ ఉమెన్ చెస్ ఛాంపియన్షిప్ – 2023 పోటీలు ఆదివారం ముగిశాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహుమతుల ప్రదానోత్సవంలో ఆయన మాట్లాడారు. చిన్నప్పటి నుంచే చెస్ క్రీడను అలవాటు చేసుకోవడం వల్ల క్రమశిక్షణ, ఏకాగ్రత అలవడుతుందని తెలిపారు. ఏ ఆటలోనైనా పోరాట స్ఫూర్తిని ప్రదర్శించడం ముఖ్యమన్నారు. అనంతరం ఈ పోటీల విజేతలకు ట్రోఫీలు, మెడల్స్ బహూకరించారు. అలాగే నేషనల్ టోర్నమెంట్‌కు బి.కీర్తిక, నటురా బేతి, గాదె శరణ్య, శశి, హాసిని, చింతల, దివ్యదర్శి ఎంపికయ్యారు. వీరు గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్‌లో జరిగే నేషనల్ టోర్నమెంట్‌లో పాల్గొననున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో చెస్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.సతీష్‌కుమార్ పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



మద్దిరాలలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నేంద్రా మల్లారెడ్డి, తదితరులు

మద్దిరాల : దివ్యాంగుల పెన్షన్‌ను మరో రూ.1000 పెంచడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకుడు నేంద్రా మల్లారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం మద్దిరాల మండల కేంద్రంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఎస్‌ఏ.రజాక్, గ్రంథాలయ కమిటీ జిల్లా డైరెక్టర్ దుగ్యాల రవీందర్‌రావు, వైస్‌ఎంపీపీ బెంజ్జంకి శ్రీరాంరెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి, శ్రవణ్‌కుమార్, బెడద వెంకన్న, అనంతుల వెంకన్న, రావుల అవిలయ్య, రాములు, అశోకరావు, మల్లయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ధర్నాను విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న విజయరామరాజు

అర్వపల్లి : భారత రాజ్యాంగాన్ని బోధించాలి–భారత రాజ్యాంగ గ్రంథాన్ని అందరికీ పంచాలి అనే డిమాండ్‌తో సోమవారం హైదరాబాద్‌లో ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో జరిగే భారీ ధర్నాను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా నాయకులు విజయరామరాజు, నరేష్‌మహరాజ్ కోరారు. ఆదివారం అర్వపల్లిలో జరిగిన డీఎస్పీ సమావేశంలో వారు మాట్లాడారు. ప్రతి విద్యాసంస్థలో ప్రతి విద్యార్థికి భారత రాజ్యాంగాన్ని సెలబస్‌గా చేర్చాలని కోరారు. వార్డు సభ్యుడి నుంచి ప్రధానమంత్రి వరకు భారత రాజ్యాంగంపై సంపూర్ణ అవగాహన కల్పించి శిక్షణ ఇప్పించాలని కోరారు. ప్రభుత్వ సమాచార, మాధ్యమాల ద్వారా భారత రాజ్యాంగంలోని పౌరుల హక్కులను విస్తృతంగా ప్రచారం చేయాలని విజ్ఞప్తి చేశారు. ధర్నాకు ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు శేఖర్, నాయకులు అంజి, నవీన్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గవ్యాప్తంగా గడపగడపకూ బీఎస్పీ



తిమ్మాపురంలో కరపత్రాలు పంచుతూ ప్రచారం చేస్తున్న బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ తిరుపతి

అర్వపల్లి : నియోజకవర్గ వ్యాప్తంగా గడపగడపకూ బీఎస్పీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు బహుజన సమాజ్ పార్టీ తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్, హైకోర్టు న్యాయవాది దందోలు తిరుపతి చెప్పారు. ఆదివారం తిమ్మాపురంలో గడపగడపకూ బీఎస్పీ–ప్రగతి భవన్‌కు ఆర్‌ఎస్పీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ చేసిన త్యాగం గురించి వివరిస్తూ, ఏనుగు గుర్తును పరిచయం చేస్తూ ఇంటింటికీ స్టిక్కర్లను అతికించడం జరుగుతుందని తెలిపారు. దశాబ్ది ఉత్సవాల పేరుతో హడావుడి చేస్తున్న ప్రభుత్వం రాష్ట్ర సాధన కోసం పోరాడిన కవులు, కళాకారులను గుర్తించకపోవడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బుడిగ మల్లేష్‌యాదవ్, మండల అధ్యక్షుడు చెరుకుపల్లి లక్ష్మణ్, మండల కోశాధికారి వెంకటాద్రి, ప్రశాంత్, చింత యాదయ్య, జీడి రవి పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ భక్తిభావం పెంపొందించుకోవాలి



పెన్‌పహాడ్ : అనిరెడ్డిగూడెంలో బొడ్రాయికి ప్రత్యేక పూజలు చేస్తున్న మంత్రి జగదీష్‌రెడ్డి



అనిరెడ్డిగూడెంలో వాటర్‌ప్లాంట్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి జగదీష్‌రెడ్డి



మంత్రి క్యాంపు కార్యాలయంలో పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి జగదీష్‌రెడ్డి



మంత్రి జగదీష్‌రెడ్డికి ఆహ్వానపత్రిక అందజేస్తున్న ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు

పెన్‌పహాడ్ : ప్రతిఒక్కరూ భక్తిభావం పెంపొందించుకోవాలని, ఆధ్యాత్మికతతోనే గ్రామాల్లో ప్రశాంత వాతావరణం నెలకొంటుందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. పెన్‌పహాడ్ మండలం మాచారం ఆవాసం అనిరెడ్డిగూడెం గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ఠోత్సవాల్లో భాగంగా ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామాల్లో అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా గ్రామదేవతల పండుగలు చేసుకోవడం వారిలోని దైవభక్తికి నిదర్శనమన్నారు. ఈ సందర్భంగా మంత్రిని ఉత్సవాల నిర్వహణ కమిటీ సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం రూ.4లక్షల మంత్రి కోటా నిధులతో తలపెట్టిన వాటర్‌ప్లాంట్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గడ్డం లక్ష్మమ్మను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నెమ్మాది భిక్షం, పీఏసీఎస్ చైర్మన్‌లు వెన్న సీతారాంరెడ్డి, నాతాల జానకిరాంరెడ్డి, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి యుగేందర్, నిడమనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, అనిరెడ్డి వెంకట్‌రెడ్డి, మామిడి అంజయ్య, గడ్డం మురహరిరెడ్డి, చల్లమళ్ల సైదిరెడ్డి, చింతరెడ్డి వాసుదేవరెడ్డి, గడ్డం మదన్‌మోహన్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ జగన్‌మోహన్‌రెడ్డి, ముదిరెడ్డి రంగారెడ్డి, వెంకట్‌రెడ్డి, సంపత్‌రెడ్డి, మహేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'నాన్నకేం తెలుసు' పుస్తకం ఆవిష్కరణ

భక్తాళాపురం ఆవాసం యర్రంశెట్టిగూడెం గ్రామానికి చెందిన పశువైద్యాధికారి యర్రంశెట్టి కిరణ్‌కుమార్ రచించిన నాన్నకేం తెలుసు పుస్తకాన్ని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ చేతుల మీదుగా ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పుస్తకాన్ని రచించిన కిరణ్‌కుమార్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కిరణ్‌కుమార్ మాట్లాడుతూ నాన్న గొప్పతనాన్ని చెప్పే ఈ పుస్తకం ప్రస్తుత యువతకు చాలా అవసరం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నెమ్మాది భిక్షం, గడ్డిపల్లి పశువైద్యాధికారి జయసుధ, నీలాల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రికి ఆహ్వానప్రతిక అందజేత

తంగెళ్లగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ సురమాంబ తల్లి, శ్రీ కంఠమహేశ్వర స్వామి ఆలయం ప్రారంభోత్సవానికి హాజరుకావాలని గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం అనిరెడ్డిగూడెంలో మంత్రి జగదీష్‌రెడ్డికి ఆహ్వానపత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



ఆర్థికసాయం అందజేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

తిరుమలగిరి : తిరుమలగిరి మండలం తొండ గ్రామానికి చెందిన ఎన్‌కోజు ఏకాచారి క్యాన్సర్ వ్యాధితో కొద్ది రోజులుగా బాధపడుతున్నారు. దీంతో బాధితుడికి ఆదివారం లయన్స్ క్లబ్ సభ్యులు రూ.5వేల ఆర్థికసాయంతోపాటు నిత్యావసర వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రామచంద్రంగౌడ్, కార్యదర్శి ఐతె శ్రీనివాస్, కోశాధికారి సురేష్, ఎం.పద్మారెడ్డి, కాకి వెంకట్‌రెడ్డి, కృష్ణమాచారి, గిరి గౌడ్, రమేష్, మధు, శ్రీనివాస్, లక్ష్మయ్య, వెంకటేశ్వర్లు, దాత సారంగుల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు మెగా హెల్త్ క్యాంప్

అర్వపల్లి : కృష్ణవేణి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేడు తుంగతుర్తి నియోజకవర్గకేంద్రంలో అపోలో స్పెక్ట్రా సౌజన్యంతో జరిగే మెగా హెల్త్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఆ ఫౌండేషన్ అధ్యక్షురాలు ఎస్.కృష్ణవేణి తెలిపారు. ఈ హెల్త్ క్యాంప్ విజయవంతానికై ఆదివారం అర్వపల్లిలో ఫౌండేషన్ ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల చేశారు. అపోలో స్పెక్ట్రా నుంచి ప్రముఖ వైద్య నిపుణులు శిబిరంలో వైద్యసేవలు అందించనున్నారని పేర్కొన్నారు.

రైతుబంధుకు ఆన్‌లైన్ ప్రక్రియ ప్రారంభం

- జాజిరెడ్డిగూడెం మండలంలో గత ఏడాదివే 450 దరఖాస్తులు
- ఈ ఏడాది పాసుపుస్తకాలు పొందిన రైతులకు అవకాశం కల్పించాలని వినతి



దరఖాస్తులు స్వీకరిస్తున్న ఏఈఓ సత్యం(ఫైల్)

అర్వపల్లి : రైతుబంధు పేరుతో ప్రభుత్వం పంట పెట్టుబడికి అందిస్తున్న సాయం కోసం రైతుబంధు వెబ్‌సైట్ ఓపెన్ కావడంతో ఆన్‌లైన్‌లో దరఖాస్తు నమోదు ప్రక్రియను ప్రారంభించారు. అయితే గత ఏడాది జూలై నుంచి డిసెంబర్ వరకు వెబ్‌సైట్ ఓపెన్ కాకపోవడంతో అప్పుడు దరఖాస్తు చేసుకున్న రైతుల దరఖాస్తులు ఆన్‌లైన్‌లో నమోదు కాలేదు. వెబ్‌సైట్‌ను అప్పట్లో ఓపెన్ చేయకపోవడంతో జాజిరెడ్డిగూడెం మండల వ్యాప్తంగా 450 దరఖాస్తులను రైతుల నుంచి అధికారులు స్వీకరించారు. ఆన్‌లైన్ నమోదుకు పోర్టల్ ఓపెన్ కాక ఆ దరఖాస్తులు అలాగే ఉండిపోయాయి. తాజాగా ప్రభుత్వం వెబ్‌సైట్‌ను ఓపెన్ చేయడంతో అప్పటి దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేసే ప్రక్రియను వ్యవసాయ అధికారులు చేపట్టారు. మళ్లీ కొత్తగా ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకు పాసుపుస్తకాలు జారీ అయిన వాటికి ఆన్‌లైన్ నమోదుకు ఇంత వరకు ప్రభుత్వం నుంచి మండలస్థాయి అధికారులకు ఎలాంటి అనుమతి రాలేదు. ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకు పాసుపుస్తకాలు జారీ అయిన రైతులకు కూడా పంట పెట్టుబడి వచ్చేలా వెబ్‌సైట్‌లో దరఖాస్తులు నమోదు అయ్యేలా చూడాలని రైతులు ఉన్నతాధికారులను కోరుతున్నారు.

జాజిరెడ్డిగూడెం మండలంలో ఇలా..

జాజిరెడ్డిగూడెం మండలంలో రైతుబంధు పథకం మొదలైనప్పటి నుంచి గతేడాది జూన్ వరకు 9,500 మంది రైతులకు పంటపెట్టుబడి సాయం ఎకరాకు రూ.5వేల చొప్పున అందుతుంది. గతేడాది జూలై నుంచి డిసెంబర్ వరకు దరఖాస్తు చేసిన కొత్త రైతులకు, ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటివరకు భూమి మార్పిడి చేసుకొని కొత్త పాసుపుస్తకాలు పొందినవారికి కూడా ఈ విడతలో పంట పెట్టుబడి సాయాన్ని అందించాలని అన్నదాతలు విజ్ఞప్తి చేస్తున్నారు.

కొత్త రైతులకు కూడా అవకాశం కల్పించాలి



ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటివరకు భూమి మార్పిడి చేసుకొని కొత్తగా పాసు పుస్తకాలు పొందిన రైతులందరికీ రైతు బంధు పథకాన్ని వర్తింపజేయాలి. వెంటనే ఈ విడత పంట పెట్టుబడి సాయాన్ని అందించాలి. – నల్లగుంట్ల రవికుమార్, రైతు, కాసర్లపహాడ్

ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నాం



గతేడాది జూలై నుంచి డిసెంబర్ వరకు రైతుబంధు కోసం దరఖాస్తు చేసుకున్న రైతుల దరఖాస్తులను వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ చేయడానికి ప్రభుత్వం నుంచి అనుమతి రాగా ఆ ప్రక్రియను నిర్వహిస్తున్నాం. ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకు కొత్త పాసుపుస్తకాలు జారీ అయిన వారికి రైతుబంధు వర్తింపుపై అనుమతి రావాల్సి ఉంది. – శశిధర్‌రెడ్డి, ఏఓ, జాజిరెడ్డిగూడెం మండలం

పేదింటి బాలికలకు వరం.. కేజీబీవీ

- కస్తూర్బా పాఠశాలల్లో విద్యార్థినులకు మెనూ ప్రకారం భోజనం
- నాణ్యమైన విద్య, మౌలిక వసతులు
- ఆత్మరక్షణ కోసం కరాటే శిక్షణ
- పాఠశాలల చుట్టూ సీసీ కెమెరాల నిఘా



కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయం

పెన్‌పహాడ్ : పేదింట్లో పుట్టిన నిరుపేద బాలికలకు కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయాలు (కేజీబీవీ) ఓ వరంగా మారాయి. చదువుకోవాలని ఆసక్తి ఉండి చదివించే స్తోమత లేని ఎంతో మందికి ఈ విద్యాలయాలు తోడుగా నిలుస్తున్నాయి. అనాథ బాలికలకు, తల్లి ఉండి తండ్రిలేని, తండ్రి ఉండి తల్లిలేని బాలికలకు మొదటి ప్రాధాన్యం ఇస్తున్నారు.

ఈ విద్యా సంవత్సరం నుంచి ఇంటర్..

పెన్‌పహాడ్ మండలంలోని కస్తూరిబాగాంధీ పాఠశాలలో ఆరు నుంచి పదో తరగతి వరకు కొనసాగుతుండగా, ఈ విద్యా సంవత్సరం నుంచి ఇంటర్ అందుబాటులోకి రానుంది. దీనిలో ఎంపీసీ, బైపీసీ ఒక్కో కోర్సుకు 40సీట్ల చొప్పున భర్తీ చేయనున్నారు. బాలికలకు ఆసక్తి ఉన్న కోర్సులను, కేటాయించిన కళాశాలలో విద్యను కొనసాగించే విధంగా అవకాశాన్ని కల్పించారు.

సకల సౌకర్యాలు..

కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయాల్లో సకల సౌకర్యాలు కల్పిస్తున్నారు. చదువులకు ఆటంకాలు ఎదురుకాకుండా చర్యలు చేపడుతున్నారు. చదువుకోవాలనే ఆతృత ఉండి ఆర్థిక స్తోమత లేని పేద విద్యార్థినులకు ఈ విద్యాలయాలు వరంగా మారాయి. ప్రతిరోజు మెనూ ప్రకారం రుచికరమైన శాకాహార, మాంసాహార భోజనం అందించడంతో పాటు వారి ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. విద్యార్థినులు చదువులకే పరిమితం కాకుండా ఆత్మరక్షణ కోసం కరాటే శిక్షణ అందిస్తున్నారు. కస్తూరిబా పాఠశాలల్లో ఎన్నో సౌకర్యాలు కల్పిస్తున్నారు.

సద్వినియోగం చేసుకోవాలి



పేద బాలికలు కస్తూరి బాగాంధీ బాలికల విద్యాలయాలను సద్వినియోగం చేసుకోవాలి. ప్రభుత్వం విద్యార్థులకు సకల వసతులు కల్పించడంతో పాటు ప్రతి విద్యార్థి చదువులో రాణించే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుంది. ఇప్పటికే కస్తూరిబారి పాఠశాలల్లో దరఖాస్తులు ప్రారంభమయ్యాయి. ఆసక్తి ఉన్న బాలికలు అందుబాటులో ఉన్న కేజీబీవీలో దరఖాస్తు చేసుకోవాలి. – ఆసియా జబీన్, కేజీబీవీ ప్రత్యేక అధికారి

బాప్టిస్టు చర్చి మహిళా కమిటీ ఎన్నిక



నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు

భానుపురి : నూతనంగా ఎన్నికైన బాప్టిస్టు చర్చి మహిళా సమాజ కమిటీ క్రైస్తవ మహిళల అభివృద్ధి కృషి చేయాలని పాస్టర్ ఎం.ప్రభుదాస్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సెంటినరి తెలుగు బాప్టిస్టు చర్చిలో మహిళా సమాజ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా పెద్దపంగు కవిత రవి, ఉపాధ్యక్షురాలిగా బొజ్జ విజయనైమన్, కార్యదర్శిగా యడవెల్లి సువార్తరత్నం, సహాయ కార్యదర్శిగా వల్లపుదాసు అరుణఅనిల్, కోశాధికారిగా పెద్దపంగు తులసి జెఫన్యా, కార్యవర్గ సభ్యులుగా వెల్పుల ఎస్తేర్ రూబెన్, బండారు ఎలిజబెత్ యేషయా, చెట్టుపల్లి ప్రమీల దేవయ్య, సుక్క దయామణి సుందర్సన్, అలురి తచిత రాబిన్సన్, సుక్క రోడామార్గరేట్ జాన్ సుమిత్రలు ఎన్నికైనట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రాజా చంద్రమోహన్, మైనం జోసఫ్ కన్నా, వల్దాస్ ఉపేందర్, వడ్డెపల్లి శ్రీనివాస్, పోలోనియస్, చంద్రశేఖర్, కొండగడప ప్రవీణ్ పాల్గొన్నారు.

బీసీ విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శిగా వంశీ యాదవ్

చిలుకూరు : బీసీ విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శిగా కొండాపురం గ్రామానికి చెందిన బాషం వంశీయాదవ్ నియామకమయ్యారు. ఈ మేరకు ఆదివారం బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య నుంచి నియామకప్రతం అందుకున్నారు. తన నియామకానికి సహకరించిన బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాలి శ్రీనివాస్ నాయుడు, సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు వీరబోయిన లింగయ్య, సుధాకర్ గౌడ్, సీతారామ సింగ్, భిక్షం గౌడ్‌కు వంశీయాదవ్ కృతజ్ఞతలు తెలిపారు.

కొత్తగూడెం తరలిన సీపీఐ నాయకులు



తిరుమలగిరి నుంచి వెళ్తున్న నాయకులు

తిరుమలగిరి : ఖమ్మం జిల్లా కొత్తగూడెంలో సీపీఐ ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రజాగర్జన బహిరంగ సభకు ఆదివారం ఆ పార్టీ నాయకులు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎల్లెంల యాదగిరి, ఎండీ.ఇక్బాల్, ఎండీ.ఫయాజ్, మండల కార్యదర్శి అశోక్, షాహీదా, ఉప్పలయ్య, సోమయ్య, కొమురయ్య, సోమలక్ష్మి పాల్గొన్నారు.

నూతనకల్ : కొత్తగూడెం జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న సీపీఐ ప్రజాగర్జనకు మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి సీపీఐ నాయకులు ఆదివారం భారీగా తరలివెళ్లారు. తరలివెళ్లిన వారిలో సీపీఐ మండల కార్యదర్శి తొట్ల ప్రభాకర్‌గౌడ్, నాయకులు రామ్మూర్తి, వెంకట్‌రెడ్డి, వీరయ్య, లాలు తదితరులు పాల్గొన్నారు.